



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 534 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 26- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/

# మరో మృతదేహం గుర్తింపు..



నాగర్ కర్నూల్ జిల్లా: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మరో మృతదేహాన్ని రెస్క్యూ టీమ్ గుర్తించింది. లోకో ట్రైన్‌లో ఉన్న మట్టిలో మృతదేహం ఉన్నట్లు గుర్తించింది. కాగా తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లాలో శ్రీశైలం ఎడమ ఒడ్డు కాలువ ( సొరంగం పైకప్పు కూలిపోయి నెల రోజులకు పైగా గడిచినా , ప్రమాదంలో మరణించిన ఎనిమిది మంది కార్మికులలో ఏడుగురి మృతదేహాలను వెలికితీయడానికి సహాయకులు కష్టపడుతున్నారు. ఫిబ్రవరి 22న 14 కిలోమీటర్ల సొరంగంలో ఒక భాగం కూలిపోయిన విషయం తెలిసిందే. దాదాపు 50 మంది కార్మికులు సొరంగం నుండి బయటకు రాగలిగారు.. సొరంగం పైకప్పు కూలిపోయిన తర్వాత వారిలో ఎనిమిది మంది లోపల చిక్కుకుపోయారు. ఇప్పటివరకు, ఒక మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. ఇప్పుడు మరో మృతదేహాన్ని రెస్క్యూ టీమ్ గుర్తించింది.కాగా శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో ఇకపై డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానం అనుసరించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. సొరంగం తవ్వకం కొనసాగింపుతోపాటు ప్రస్తుతం టన్నెల్ ప్రమాదస్థలి వద్ద చేపడుతున్న సహాయక చర్యల్లో కూడా ఈ విధానాన్ని అమలు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్..
## సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, మార్చి 25: తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.





## ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులు ప్రారంభించాలి
## డిప్యూటీ సీఎం భట్టికి మల్లారెడ్డి వినతి

హైదరాబాద్, : హైదరాబాద్ నగర శివారులో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ వంతెన పనులు ప్రారంభించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కోరారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం ఇచ్చారు.



## కేంద్ర మంత్రా? కార్పొరేటరా?
## బండి సంజయ్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

హైదరాబాద్, : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పలు ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. ఇంతకూ బండి సంజయ్ కుమార్‌కు చదువు వచ్చా? పాన్‌షాపుల దగ్గర గుట్కాలు వేసుకునేడిలా మాట్లాడుతున్నారని అన్నారు.



## ‘గోకా.. నాకా’ అన్నట్లుంది.!

నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇవాళ ఓ రేంజ్ లో రెచ్చిపోయారు. అసెంబ్లీ దగ్గర మీడియాతో జరిపిన చిట్ చాట్ లో ఆయన తన ప్రత్యర్థిపై పరోక్షంగా సెటైర్లు వేశారు. “ సోషల్ మీడియాలో కొందరు కోతి రాముళ్ళు ఉన్నారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికితే గోకా.. నాకా అన్నట్లు ఉంది వాళ్ళ వ్యవహారం. ఆ కోతి రాముడు ఎవరో సందర్భం వచ్చినప్పుడు చెప్తా. అది అసలే కోతి... కళ్ళు తాగింది.. ఇష్టా రీతిలో మాట్లాడుతోంది.



# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్.. సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, మార్చి 25: తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది.

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో ఈరోజు (మంగళవారం) విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీసు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రిప్లై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీసులు ఎటువెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు.స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన విధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు.ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది.న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్



రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగి పోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందనిని చెప్పిందని చెబుతూ.. పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ తరపు వాదనలు ముగియగా.. తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. ఏప్రిల్ 2న స్పీకర్,అసెంబ్లీ సెక్రటరీ తరపు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు.

## ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులు ప్రారంభించాలి

## డిప్యూటీ సీఎం భట్టికి మల్లారెడ్డి వినతి

హైదరాబాద్, : హైదరాబాద్ నగర శివారులో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ వంతెన పనులు ప్రారంభించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కోరారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం ఇచ్చారు. సుమారు 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులు పెండింగ్ లో ఉన్నాయని మల్లారెడ్డి చెప్పారు. వంతెన పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పనులు వేగవంతమయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు.



## ‘గోకా.. నాకా’ అన్నట్లుంది.!

నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇవాళ ఓ రేంజ్ లో రెచ్చిపోయారు. అసెంబ్లీ దగ్గర మీడియాతో జరిపిన చిట్ చాట్ లో ఆయన తన ప్రత్యర్థిపై పరోక్షంగా సెటైర్లు వేశారు. “ సోషల్ మీడియాలో కొందరు కోతి రాముళ్ళు ఉన్నారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికితే గోకా.. నాకా అన్నట్లు ఉంది వాళ్ళ వ్యవహారం. ఆ కోతి రాముడు ఎవరో సందర్భం వచ్చినప్పుడు చెప్తా. అది అసలే కోతి... కళ్ళు తాగింది.. ఇష్టా రీతిలో మాట్లాడుతోంది. దళితులు అంటే వారికి ఈర్ష్య.. స్వతంత్రంగా నిలబడితే తట్టుకోలేకపోతున్నారు. గతంలో వాళ్లకు లీక్‌ల అలవాటు ఉంది.” అంటూ ఓ రేంజ్ లో ఆడుకున్నారు ఎమ్మెల్యే వీరేశం.ఇంకా కోపం ఆగక, మరో దఫా దండకం అందుకున్నారు. “వాళ్లకు లీక్‌లు అంటే ఇష్టం.పల్లీ బఠానీలకు పేపర్లు అమ్ముకుంటారు. చదువు విలువ మాకు తెలుసు. చదవుకునే వారి జీవితాలను పల్లీ బఠానీలకు అమ్ముకున్నారు. దమ్ముంటే డైరెక్ట్ గా ఎదుర్కోవాలి. వాళ్లకు అనుమానాలు ఉంటే సభలో లేవనెత్తోచ్చు. నా పేరు తీస్తే..దళిత సమాజం ఏమనుకుంటుందోనన్న భయం వారికి ఉంది. అందుకే ఆకాశరామన్న ఉత్తరాలు. వాళ్లు బయటకు వస్తే ..నేనూ బయటకు వస్తా. ఎగ్జామ్స్ నిర్వాహణ కు సిస్టం ఉంటుంది. సిస్టంను అడిగితే అసలు విషయాలు తెలుస్తాయి. నన్ను గెలికి గెలికించుకోవద్దు.” అంటూ తిట్ల పురాణం పూర్తి చేశారు వీరేశం.



## కేంద్ర మంత్రా? కార్పొరేటరా?

## బండి సంజయ్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

హైదరాబాద్, : కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పలు ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. ఇంతకూ బండి సంజయ్ కుమార్‌కు చదువు వచ్చా? పాన్‌షాపుల దగ్గర గుట్కాలు వేసుకునేడిలా మాట్లాడుతున్నారని అన్నారు. కేంద్ర మంత్రి స్థాయికి తగినట్లు మాట్లాడటం లేదని అన్నారు. బండి సంజయ్ కుమార్ కరీంనగర్ కార్పొరేటరా? కేంద్ర మంత్రా? అనే అనుమానం కలుగుతుందని అన్నారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ మీద ప్రతి అడ్డమైన వ్యక్తులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పై చేసిన ఆరోపణలు రుజువు చేయాలని కేంద్ర మంత్రి సంజయ్ కుమార్‌కు సవాల్ చేశారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు.





**-ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే...**

**-ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి..**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి..**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు.. ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రతి స్కూళ్లకు రెసిడెన్షియల్ భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని రంగాల్లో ముస్లిం మైనార్టీలకు హస్తం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మైనార్టీలకు సముచిత స్థానం, గౌరవం కల్పించామన్నారు.ఎన్నో దశాబ్దాలుగా ముస్లింలు కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తున్నారని తెలిపారు.రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణం

## క్రైస్తవ లోకాని తీరని లోటు

**-హుజూర్నగర్ లో కోవ్వత్తులతో సంతాపం రెవ. గడ్డం డేవిడ్ రాజు**

**-సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయం**

**-హుజూర్నగర్ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

హుజూర్నగర్ పట్టణ కేంద్రం నందు టౌన్ హల్ వద్ద ఈ రోజు పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకులు అకాల మరణం పట్ల కొవ్వొతులతో ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ న్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెవ. గడ్డం డేవిడ్ రాజు, హుజూర్నగర్ పాస్టర్స్ పెలోషిఫ్ చైర్మన్ రెవ. తలకప్పల సుధాకర్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన దైవజనుడు ప్రవీణ్ పగడాల మరణ వార్త వినగానే హృదయంలో చాలా బాధ కలిగింది ఎందుకంటే తెలుగు రెండు రాష్ట్రాలలో క్రైస్తవ సమాజం మరియు దైవ సేవకుల పక్షమున నిలబడి పోరాడిన గొప్ప యోధుడు దేవుడు తనకు ఇచ్చిన వాక్చాతుర్యంతో అనేక టీవీ ఛానల్లో మరియు యూట్యూబ్ ఛానల్ లో క్రైస్తవుల పక్షాన డిబేట్ లో పోరాడిన గొప్ప యోధుడు అనీ వారు మరణించడం తెలుగు రెండు రాష్ట్రాల క్రైస్తవ ప్రజలకు , దైవ సేవకులకు తీరనిలోటు అనీ అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, హుజూర్నగర్ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయం మాట్లాడుతూ ఈ యాక్సిడెంట్ మరణం పట్ల పలు అనుమానాలు, అతనిని హత్య చేశారానే భావన కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ పోలీసు వారు సమగ్ర విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ సలహా దారులు రెవ. మేడి పాల్,హుజూర్నగర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. పెద్దపంగు ఆమోస్, హుజూర్నగర్ నియోజకవర్గ సెక్రటరీ పాస్టర్ పాతకోటి దేవదానం, పాస్టర్ పాతకోటి జాషువా తదితరులు పాల్గొన్నారు

# మరో మృతదేహాన్ని గుర్తించిన రెస్క్యూ టీమ్

నాగర్ కర్నూల్ జిల్లా: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మరో మృతదేహాన్ని రెస్క్యూ టీమ్ గుర్తించింది. లోకో ట్రైన్‌లో ఉన్న మట్టిలో మృతదేహం ఉన్నట్లు గుర్తించింది. కాగా తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లాలో శ్రీశైలం ఎడమ ఒడ్డు కాలువ ( సొరంగం పైకప్పు కూలిపోయి నెల రోజులకు పైగా గడిచినా , ప్రమాదంలో మరణించిన ఎనిమిది మంది కార్మికులలో ఏడుగురి మృతదేహాలను వెలికితీయడానికి సహాయకులు కష్టపడుతున్నారు. ఫిబ్రవరి 22న 14 కిలోమీటర్ల సొరంగంలో ఒక భాగం కూలిపోయిన విషయం తెలిసిందే. దాదాపు 50 మంది కార్మికులు సొరంగం నుండి బయటకు రాగలిగారు.. సొరంగం పైకప్పు కూలిపోయిన తర్వాత వారిలో ఎనిమిది మంది లోపల చిక్కుకుపోయారు. ఇప్పటివరకు, ఒక మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. ఇప్పుడు మరో మృతదేహాన్ని రెస్క్యూ టీమ్ గుర్తించింది.కాగా శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో ఇకపై డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానం అనుసరించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. సొరంగం తవ్వకం కొనసాగింపుతోపాటు ప్రస్తుతం టన్నెల్ ప్రమాదస్థలి వద్ద చేపడుతున్న సహాయక చర్యల్లో కూడా ఈ విధానాన్ని అమలు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటికి తీసుకొచ్చేందుకు అవసరమైన సహాయక చర్యలు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వీటిని నిరంతరం దగ్గరుండి పర్యవేక్షించేందుకు ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటిని ప్రత్యేకాధికారిగా నియమించాలని సీఎస్ శాంతికుమారికి సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదస్థలిలో నెల రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిని రెవెన్యూ (విపత్తు నిర్వహణ విభాగం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, ఆర్మీ కల్నల్ పరీక్షిత్ మెహ్రా.. ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం 700 మంది సిబ్బంది ఆపరేషన్‌లో నిమగ్నమైనట్లు తెలిపారు.

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్..**

టన్నెల్‌లో ప్రమాదం జరిగిన నాటి పరిస్థితి, ప్రస్తుత పరిస్థితి, రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న తీరుపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీశైలం (ఇన్‌లెట్) నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున.. గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా మారిందని సీఎంకు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్ల మేర




ప్రదేశాన్ని అత్యంత ప్రమాదకర జోన్‌గా గుర్తించినట్లు నివేదించారు. అయితే ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకోవడానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇన్‌లెట్ వైపు నుంచి టీబీఎంను పూర్తిగా తొలగిస్తున్నందున.. ఇకపై డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానంలో టన్నెల్ తవ్వకం చేపట్టడం ఉత్తమమని అధికారులు నివేదించగా.. ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం నిర్దేశించారు. ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ నివేదికతో కేంద్ర మంత్రిత్వశాఖల నుంచి డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానానికి అనుమతి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఏప్రిల్ 10 కల్లా రెస్క్యూ ఆపరేషన్ పూర్తి..

టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ఇప్పటి వరకు ఒక మృతదేహం లభ్యమైంది. ఇప్పుడు మరో మృత దేహాన్ని రెస్క్యూ టీమ్ గుర్తించింది. మిగిలిన వారి ఆచూకీ కనుగొనేందుకు ఎంత సమయం పడుతుందని సీఎం రేవంత్ ఆరా తీశారు. దీంతో ఏప్రిల్ 10వ తేదీ కల్లా రెస్క్యూ ఆపరేషన్ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ విధానమే మేలు అని అధికారులు చెప్పగా.. వెంటనే నిపుణుల కమిటీని వేసి అనుమతులు సాధించాలని సీఎం అన్నారు. ఇదిలా ఉండగా.. ఇన్‌లెట్ టీబీఎంపైనే టన్నెల్ పైకప్పు కూలడంతో ఇప్పటికే అది దాదాపుగా ధ్వంసమయిందని అధికారులు తెలిపారు. దాని భాగాలను కట్ చేస్తున్నామని చెప్పారు. ఆ స్థానంలో కొత్త టీబీఎం కాకుండా ఇన్‌లెట్ వైపు పూర్తిగా సొరంగం తవ్వకానికి డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానం అనుసరించాలని అన్నారు. ఔట్‌లెట్ వైపు మాత్రమే టీబీఎంకు త్వరలో బేరింగ్‌ను అమర్చి వినియోగించాలని నివేదించగా.. సీఎం అంగీకరించారు.

## భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అవగాహన కార్యక్రమం



అక్షర విజేత/పరకాల ప్రతినిధి

గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశానుసారం ఒకే దేశం ఒకే ఎన్నికపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరంగ సంతోష్ కుమార్ పాల్గొన్నారుజి ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహిత్ జయంతి లాల్ బిజెపి నాయకులు మార్త రాజభద్రయ్య, చందుపట్ల రాజేందర్ రెడ్డి , బెజ్జంకి పూర్ణ చారి, కుక్కల విజయకుమార్, మార్త బిక్షపతి, సంగా పురుషోత్తం, దంచనాల సత్యనారాయణ, భాస్కరాచారి, రాంబాబు, బూత్ అధ్యక్షులు మరాఠి నరసింగరావు, ముత్యాల దేవేందర్, సంఘ నరేష్, ఉడుత చిరంజీవి, బీరం రాజిరెడ్డి, గాజుల రంజిత్, తదితరులు పాల్గొన్నారు

## జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పనికి రావాలి



అక్షర విజేత/పరకాల ప్రతినిధి

మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పరకాల మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న కొత్త ఆహార భద్రత కార్డుల పర్యవేక్షణ కోసం వెళ్లి పరకాలకువెళ్లు దారిలో మిర్చీ ఏరడానికి వెళ్లి వస్తున్న కూలీలను ఆపి వారికి ఈ నెల 31 వ తేదీన ఆర్థిక సంవత్సరం మగుస్తున్నందున వంద పని దినాలు పూర్తి అవుతుంది కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనికి రావాలని సూచించారు.ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల మేలు కోసమేనని ఒక కుటుంబానికి 100 రోజులు పని చేస్తే రోజుకు మూడు వందల చొప్పున ముప్పై వేలు వస్తాయని మిగతా రోజులు వేరే పని చేసుకునే అవకాశం ఉందని తెలిపారు అలాగే కనీసం 20 రోజులు పని చేస్తే ఆత్మీయ భరోసా కింద 12000 వస్తాయని కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఉపాధి హామీ పనికి రావాలని అన్నారు.పంచాయతీ కార్యదర్శి యం. శ్రీనివాస్ కారోబార్ శ్రీనివాస్ వెంట ఉన్నారు

## విజేత కథనానికి కదిలిన అధికార యంత్రాంగం.

**-అలీమియా కుంట కాల్వను ధ్వంసం చేస్తున్న రియాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి అనే కథనానికి విశేష స్పందన.**

**-అలీమియా కాల్వను సందర్శించిన ఇరిగేషన్, సర్వేయింగ్ అధికారులు.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

విజేత కథనానికి కదిలిన అధికార యంత్రాంగం అలీమియా కుంట కాలువను సందర్శించి సర్వే నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఆలీమియా కుంట కాల్వల కబ్జా పై రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తూ స్థానిక నాయకులతో పాటు పలువురు అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. విజేత పత్రిక ఈ విషయంపై ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన ఇరిగేషన్ అధికారులు, సర్వేయింగ్ అధికారులు వచ్చి మంగళవారం సందర్శించడం జరిగింది. ఇరిగేషన్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మండల సర్వే కృష్ణారెడ్డిలు ఆలీమియా కాల్వలను సందర్శించి ఇక్కడ కాలువ ఉన్నది నిజమేనని, విలేజ్ మ్యాప్ లో సర్వేనెంబర్. 23, 40 కాలువ ఉందని, పూర్తి సర్వే రిపోర్ట్ ను త్వరలోనే పై అధికారులకు పంపిస్తామని తదుపరి అధికారుల నిర్ణయం మేరకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇరిగేషన్ కాల్వలను రక్షించి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు.



# పన్నుల వసూల్లో నిర్లక్ష్యం తగదు..

**-నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూలు చేయాలి.**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

అక్షర వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లా అమరచింత, ఆత్మకూరు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల వసూళ్లు సహా ఎల్ఆర్ఎస్ పేమెంట్ లపై దృష్టి సారించాలని, అదేవిధంగా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో ఆత్మకూరు, అమరచింత మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బిల్ కలెక్టర్ ల తో పాటు మున్సిపాలిటీలో సిబ్బందిని అందరినీ పన్ను వసుల కోసం కేటాయించి వేగంగా వసూళ్లు చేయాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్ ద్వారా, మరియు డోర్ టు డోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, రెండు మున్సిపాలిటీల యొక్క ఆదాయము, ఖర్చులపై కలెక్టర్



సమీక్షించారు. ఎల్ఆర్ఎస్ పేమెంట్లపై దృష్టి సారించాలి ఎల్ఆర్ఎస్ పేమెంట్లపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇదివరకే రూ.1000 కట్టి దరఖాస్తు చేసుకున్న వారు ఎల్ఆర్ఎస్ ఫీజు పేమెంట్ చేసి రెగ్యులరైజ్ చేసుకునే విధంగా వారికి తెలియజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరించుకోకపోతే అనధికారిక లేఔట్ లపై చర్యలు తప్పవని యజమానులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో అమరచింత మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు ఉన్నారు.

# పంట నష్టానికి పూర్తి నివేదిత ప్రభుత్వానికి అందజేస్తాం..

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

ఇటీవల కురిసిన అకాల వర్షం, వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన వరి పంటలను కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్ తో కలిసి పరిశీలించారు. వెంకట్ రాములు అనే వరి రైతు పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.సంకిరెడ్డి పల్లి లో మొత్తం ఎన్ని ఎకరాల్లో పంట డామేజ్ అయిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆరా తీయగా, వ్యవసాయ శాఖ సర్వే చేసిన ప్రకారం 170 ఎకరాల్లో పంట డామేజ్ అయిందని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వడగండ్లు, అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి పూర్తి వివరాలు నివేదిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ సందర్శన కొత్తకోట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ ను కలెక్టర్ సందర్శించారు. వేగంగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.ఇంకా మోడల్ హౌస్ నిర్మాణం ప్రారంభం కాని మండలాల్లో వెంటనే



ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, హౌసింగ్ పీడీ పర్వతలు, డి ఈ విటోభా, ఉద్యాన శాఖ అధికారి అక్బర్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇస్నాపూర్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా

# మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక కాట సుధా శ్రీనివాస్ గౌడ్



అక్షర విజేత పటాన్చెరువు

పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాట సుధా మాట్లాడుతూ మహిళల సాధికారితకు విద్య, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని, ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సంచారిణి అయిన సునీతా విలియమ్స్ ప్రపంచంలో మహిళల కీర్తిని చాటిన మహానుభావురాలని, తను అందించిన ప్రేరణతో మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి నడుం కట్టాలని అన్నారు. సంప్రదాయ పరంగా చీర, గాజులు, బొట్టు మహిళల గొప్పతనానికి ప్రతీకలని, ఇవి ఆత్మగౌరవాన్ని పెంచే అంశాలని తెలిపారు.





# నాణ్యమైన విద్యుత్ ఇస్తూ పంటలను కాపాడాలి.

**-రైతుల పంటలను కాపాడాలి.**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు.**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు ఇచ్చి రైతుల రబీ పంటలు రక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బోర్ల కింద రైతులు రబీలో వరి సాగు చేశారన్నారు. కొందరు ప్రాజెక్టుల కాలువలపై మోటార్లు వేసుకొని వరి సాగు చేశారన్నారు. ప్రస్తుతం కొన్ని వరిచేలు కోతకు రాగా మరికొన్ని వరిచేలు కొనవడ్లు పట్టాయని, మరికొన్ని పాలు పోసే దశలో ఉన్నాయన్నారు. 25 రోజులు సక్రమంగా కరెంటు సరఫరా చేస్తే రైతుల పంటలు చేతికి వస్తాయన్నారు.జిల్లాలో పలుచోట్ల లో వోల్టేజ్ కారణంగా బోర్ల నీరు పంటలకు అందటం లేదన్నారు. దీంతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెం లో నీరు పారక పంటను పశువులకు వదిలేసారన్నారు. నాచహళ్లి సబ్ స్టేషన్ పరిధి మూడు గ్రామాలలో లో వోల్టేజ్ కారణంగా పంటలకు నిరంతరం లేదని మంగళవారం రైతులుసబ్ స్టేషన్ వద్ద ధర్నా చేశారన్నారు. జిల్లాలో పలుచోట్ల లోబోల్టేజ్ సమస్య వల్ల పంటలకు మీరు అందటం లేదని చెబుతున్నారన్నారు. నాణ్యమైన విద్యుత్తు అందించి పంటలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యుత్తు యంత్రాంగాన్ని కదిలించాలన్నారు. ప్రభుత్వం తాత్సారం చేస్తే మరికొన్నిచోట్ల పంటలు ఎండి ఆందోళన బాట పట్టే పరిస్థితి ఉందన్నారు. పంటలు ఎండితే తప్పని పరిస్థితుల్లో రైతుల పక్షాన రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. అంతేగాక ఇటీవల వడగండ్ల మనకు వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని వారిని ఆదుకోవాలని అన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెంలో 100 ఎకరాల్లో వడగండ్ల వానకు పంట దెబ్బతిన్నని కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లిలో 170 ఎకరాల్లో పంట దెబ్బతిన్నని రైతులు స్వయంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారన్నారు. నష్టపోయిన రైతాంగానికి తక్షణం సహాయం అందించాలన్నారు. వనపర్తి పట్టణంలో ఇండ్లకు కరెంటు కోతలు పెరిగి ప్రజలు వేసవిలో ఇబ్బందులు పడుతున్నారని, కోతలు లేని



కరెంటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, రమేష్, మోష, గోపాలకృష్ణ, ఎర్రకురుమన్న, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు వనపర్తి లో సిపిఐ శతజయంతి ఉత్సవాలు మార్చి 23న మిగితాయని జిల్లా కార్యదర్శి కె విజయరాములు అన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలు కృషికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించారన్నారు. దాతలు తమ వంతు సహాయం చేశారన్నారు. ఉత్సవాల సందర్భంగా భారీ ర్యాలీ సభ విజయవంతమైందని, విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి జిల్లా పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# మిర్చి రైతులను కేంద్రం ఆదుకోవాలి

**-సబ్సిడీ రుణాలు అందించి, నకిలీ విత్తనాల విక్రయాలను నియంత్రించాలి**

**-లోక్ సభలో 377 నిబంధన కింద కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రిని కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

అక్షర విజేత ఖమ్మం :

తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో మిరప పంట అత్యధికంగా సాగవుతోందని.. అయితే రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. ఈ మేరకు 377 నిబంధన కింద మిర్చి రైతుల పక్షాన పలు అంశాలను ప్రస్తావించారు.ఆ వివరాలు ఇలా.ః దేశంలో మిర్చి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రభాగంలో ఉంది. గతేడాది 12.43 లక్షల హెక్టార్లలో మిర్చి సాగు చేయగా 48.29 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. ఖమ్మం, వరంగల్ మరియు మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సాగవుతోంది. తెల్లదోమ, విల్ట్ మరియు ఆకు ముడత వంటి తెగుళ్లతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అధిక ఖర్చులతో ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మార్కెట్ హెచ్చుతగ్గులు, మధ్యవర్తుల దోపిడీతో నష్ట పోతున్నారు. వర్షాభావం, సరైన నీటిపారుదల సదుపాయం లేక, కల్తీ విత్తనాలు, కార్మికుల కొరత, అధిక వ్యయంతో రైతులపై ప్రభావం పడి.. అప్పుల పాలవుతున్నారు.కేంద్ర ప్రభుత్వం స్పందించి..చీడపీడల నియంత్రణ చర్యలు చేపట్టి, సబ్సిడీలు అందించడం, మద్దతు ధర కల్పించడం, నిల్వ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు అందించడం.. వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.



## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి దిశగా సింగిల్ విండో

**-రుణాల వసూళ్ళలో జిల్లాలోనే అగ్రగామి**

**-నాగవరం సింగిల్ విండో చైర్మెన్ మధుసూదన్ రెడ్డి**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంపూర్ణ సహకారంతో సింగిల్ విండోను అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నామని నాగవరం విండో చైర్మెన్ మధుసూదన్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆ సంఘం మహాజన సభ జరిగింది. సుమారు 250 మంది సింగిల్ విండోలో సభ్యత్వం కలిగిన రైతులు ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. మహాజన సభకు అధ్యక్షత వహించిన మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రూ 2లక్షల రుణమాఫీతో సింగిల్ విండోలకు ఆర్థిక జవసత్వాలు కలిగాయని అన్నారు. ఏళ్ళ తరబడి నిలిచి పోయిన బకాయిలన్నీ వసూలయ్యాయని దీంతో నాగవరం సింగిల్ విండోను ఉమ్మడి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపామని అన్నారు. రుణమాఫీ అయిన రైతులకు తిరిగి అప్పులు ఇచ్చామని అన్నారు. రైతపక్షపాతిగా మారిన కాంగ్రెస్ సర్కార్ పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మున్ముందు మరింత అభివృద్ధిని సాధిస్తామని సింగిల్ విండో చైర్మెన్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణ సిబ్బంది గోవిందు రమ దేవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపద్బాంధవుడు సయ్యద్ ఇమామ్





**-మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ**

**-రంజాన్ సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ**

అక్షర విజేత తిరుమలాయపాలెం

ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంలో సయ్యద్ ఇమామ్ ముందు వరుసలో ఉంటాడు తన సొంత తండ్రి పేరు మీద హల్ హజ్ మదర్ సాహెబ్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆపద్బాంధవుడు లాగా తన వంతు సహాయం అందిస్తూ వారికి చేదోడువాదులుగా ఉంటూ ఎంతోమంది మేధావుల రాజకీయ నాయకుల అధికారుల మన్ననలను మనలను మనలను సొంతం చేసుకున్నాడు ఆయనే సయ్యద్ ఇమామ్ మండల పరిధిలోని గోల్ తండా గ్రామపంచాయతీ శివారు జింకల గూడెం గ్రామానికి చెందిన సయ్యద్ ఇమామ్ చిన్నతనంలోనే తన తండ్రి కష్టపడి సయ్యద్ ఇమామ్ ను చదివించాడు ఆయన బాల్యం మండల పరిధిలోని జల్లేపల్లి స్కూల్లో విద్యాభ్యాసం నిర్వహించగా అనంతరం హైదరాబాదు నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తనదైన ముద్ర వేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగాడు ఎంత ఎదిగిన జన్మనిచ్చిన తల్లిదండ్రుల సొంత ఊరు విద్యాభ్యాసం నేర్పిన పాఠశాలను మర్చిపోకుండా తన తండ్రి పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు నిరుపేదలకు తన వంతు సహకారం అందిస్తూ వస్తున్నాడు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాలో వచ్చిన భారీ వరదలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా పూర్తిగా ఆకేర్ వరద ఉధృతిలో గ్రామం పూర్తిగా కొట్టుకుపోగా నిరాశయులుగా ఉన్న రాకాసి తండా ప్రజలకు తన వంతు సహాయంగా మొదటిసారిగా వారిని గుర్తించి నిత్యవసర సరుకులు పంపిణీ చేయగా ఆయనను ఆదర్శంగా తీసుకున్న ఎంతోమంది స్వచ్ఛంద సంస్థలు వారికి ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సంవత్సరం మండల పరిధిలోని సుమారు వేయి మందికి పన్నెండు రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ పేద ప్రజలకు ఆపద్బాంధవుడుగా నిలిచాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ హాజరై నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది ఉన్నత స్థాయి కలిగి ఉన్న కొంతమందికే సేవా దృక్పథం కలిగి ఉంటుందని అలాంటి కోవకు చెందన సయ్యద్ ఇమామ్ ను ఆయన ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి చింత వీరారెడ్డి గ్రామ పెద్దలు సయ్యద్ పెద్ద మదర్ సాహెబ్ మండల మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సైదా సిపిఎం నాయకులు షేక్ ఇమామ్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇమామ్ మాజీ సర్పంచ్ కరీం ట్రస్ట్ కో చైర్మన్ సిలార్ షేక్ ఖాసిం రాజ్వి సయ్యద్ కాసిఫ్ టిఆర్ఎస్ నాయకులు షేక్ చందు కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం మండల కాంగ్రెస్ నాయకులు వెన్నం సుధాకర్ రెడ్డి సయ్యద్ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ కేంద్రంగా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్

**-భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



అక్షర విజేత పటాన్చెరువు

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల అమీన్పూర్ కేంద్రంగా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు అయిందని ఆయన తెలిపారు. అమీన్పూర్ మున్సిపాలిటీ తో పాటు తో పాటు రామచంద్రాపురం పరిధిలోని డివిజన్లు, మున్సిపాలిటీలు నూతన పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయని ,ఈ మేరకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం..మంగళవారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల పాత గ్రామపంచాయతీ భవనాన్ని వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. శాఖ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీజడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎక్సైజ్ సిఐ పరమేశ్వర్ గౌడ్, సత్యనారాయణ, ఏఈ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ.



అక్షర విజేత. బోనకల్ :

రంజాన్ పర్వదినం సందర్భంగా మంగళవారం బోనకల్ మండల కేంద్రం లోని కొత్త మసీదులో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 400 మంది పేద ముస్లిం కుటుంబాలకు తోఫా(పండుగ సామాగ్రి)పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా లు మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ,ప్రభుత్వం కూడా ముస్లింల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్ కేటాయించాలని కోరారు.ఈ. నెల 28వ తారీకు న మండల కేంద్రం లోని రైతు వేదికలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని అన్ని గ్రామాల ముస్లిం సోదరులు , మండల అధికారులు అన్ని పార్టీల మండల ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం యొక్క లక్ష్యాలను, ఆశయాలను వివరించారు .ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం గౌరవ సభ్యులు జానీ పాషా, సెంట్రల్ కమిటీ సభ్యులు జానీమియా ,మండల ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఉపాధ్యక్షులు షాజహాన్, బోనకల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మీరా సాహెబ్ ,కమిటీ సభ్యులు రఫీ,దస్తగిరి ,బాబు, రంజాన్, షరీఫ్ పాల్గొన్నారు.

# కప్పాడులో వైభవంగా శ్రీ శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం.





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

శ్రీశ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం ఘనంగా జరిగాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పపాడు గ్రామంలో శ్రీ శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బూడిద రాజిరెడ్డి మాట్లాడుతూ కప్పపాడు గ్రామ ప్రజలందరికీ వెంకటేశ్వర స్వామి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్ణాకర్, మార్కెట్ కమిటీ డైరెక్ట్ బూడిద రాఘవేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బూడిద రాజిరెడ్డి , వైస్ చైర్మన్ దొడ్డి సత్తయ్య, మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నిట్టు జగదీష్, మాజీ చైర్మన్ బూడిద మల్లా రెడ్డి ఉడుతల జలందర్ గౌడ్, తిరుమలేష్, శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు కళ్యాణ మహొత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## ఆపద్బాంధవులైన కుటుంబ స్నేహితుల సంఘం



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన బండారు కురుమయ్య గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది.కుటుంబ స్నేహితుల సంఘం అధ్యక్షుడు జొల్లు గంగన్న ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని 60 వేల రూ"లు వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కుటుంబ స్నేహితుల సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి రాము,రాధాకృష్ణ,బలరాం,కుమార్,కురుమయ్య,మోహన్, మధు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ వనపర్తి జిల్లా ఇన్చార్జిగా వీపనగండ్ల గ్రామవాసి దీపిక

అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల గ్రామానికి చెందిన దీపిక ఇంపాక్ట్ సంస్థ చైర్మన్, ప్రేరకుడు గంప నాగేశ్వరరావు నుండి వనపర్తి జిల్లా ఇంపాక్ట్ ఇన్చార్జిగా నియామక పత్రం అందుకున్నారు. హైదరాబాదులో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రేరణ వాక్చాతుర్యం శిక్షణ తరగతులకు వీపనగండ్ల మండల కేంద్రం నుండి హాజరైన దీపిక తన ప్రతిభను కనబరిచి ప్రథమ బహుమతి అందుకున్నారు. ప్రేరణ తరగతులలో ప్రతిభ కనబరిచిన దీపికను ప్రశంసా పత్రంతో అభినందిస్తూ వనపర్తి జిల్లా ఇంపాక్ట్ ఇన్చార్జిగా గంప నాగేశ్వరరావు నియమించారు.ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ ప్రముఖ సినిమా నటుడు ప్రదీప్ కుమార్, నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.విద్యార్థులు,యువతి యువకులలో ఉండే సృజనాత్మకత ప్రేరణ తరగతులు నిర్వహించి ప్రతిభను బయటకు తీస్తానని అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, ఈవిటీజింగ్, డ్రగ్స్, బాల్య వివాహాల వంటి అసాంఘిక కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తానని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించి వారి భవిష్యత్తును మార్చడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు.



# ఖమ్మం నగరం కార్పొరేషన్ బడ్జెట్ ఆమోదం సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**-188 కోట్ల 31 లక్షల రూపాయలతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం.**

**-60 డివిజన్ లలో పన్నుల రీ-అసెస్మెంట్ సర్వే నిర్వహణకు చర్యలు.**

**-60 డివిజన్లను ఐదు జోన్లుగా విభజించి పాలన సాగించేందుకు ప్రణాళికలు రూపకల్పన.**

**-ప్లాస్టిక్ రహిత ఖమ్మం నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి**

అక్షర విజేత ఖమ్మం:

2025-26 ఆర్థిక సంవత్సరానికి 188 కోట్ల 31 లక్షల రూపాయలతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం పొందినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఖమ్మం నగరపాలక సంస్థ కు సంబంధించి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, ఆదాయ, ఖర్చు వివరాలు, 2024-2025 సవరించిన బడ్జెట్ తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఖమ్మం నగరపాలక సంస్థ కు 188 కోట్ల 31 లక్షల రూపాయలతో బడ్జెట్ ను ఆమోదించడం జరిగింది. ఇంటి పన్ను ద్వారా 33 కోట్ల 92 లక్షలు, సర్ చార్జ్ స్టాంప్ డ్యూటీ ద్వారా 13 కోట్లు, పన్నేతర ఆదాయం ద్వారా 55 కోట్ల 90 లక్షల ఆదాయం సమకూరుతుందని బడ్జెట్ లో అంచనా వేయడం జరిగిందని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ చార్జీలు, రుణాల చెల్లింపు, 10% గ్రీన్ బడ్జెట్ కలుపుకొని చార్జీ వ్యయం క్రింద 65 కోట్ల 5 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ ఖర్చు, సాధారణ పరిపాలన టౌన్ ప్లానింగ్ కు 14 కోట్ల 12 లక్షల రూపాయలు, క్యాపిటల్ ఖర్చు కు 23 కోట్ల 65 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రణాళికేతర నిధులు, ప్రణాళిక నిధులు, ఇతర గ్రాంట్స్ ద్వారా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వచ్చే ఆర్థిక సంవత్సరం 78 కోట్ల 72 లక్షల క్యాపిటల్ ప్రాజెక్ట్స్ ఫండ్ బడ్జెట్ అంచనాలను రూపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి బడ్జెట్ ప్రాథమిక లెక్కలపై లోతుగా చర్చ పెట్టడం జరిగిందని అన్నారు. ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్పోరేషన్ పరిధిలో ఆస్తి పన్ను, ఇతర పన్నులు రీ-అసెస్మెంట్ చేసి ఆదాయ మార్గాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్పోరేషన్ లో గతంలో ఎక్కడా లేని విధంగా వరదలు వచ్చిన సమయంలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పని చేశారని కలెక్టర్ ప్రశంసించారు. వరదలు వచ్చిన ప్రాంతాల్లో ఆస్తి పన్ను సడలింపులో సైతం పాలనావర్గం మంచి నిర్ణయం తీసుకుందని కలెక్టర్ అభినందించారు. ఎల్.ఆర్.ఎస్. ద్వారా కూడా కార్పోరేషన్ కు ఆదాయం వస్తుందని, వాటిని సైతం సరిగ్గా వినియోగించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. టౌన్ ప్లానింగ్, అద్దెల ద్వారా వచ్చే ఆదాయం, పన్నుల వసూలు మొదలగు ఆదాయ మార్గాలు పెంచుకోవడం, గతం కంటే 25 శాతం ఆదాయం పెరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్పొరేషన్ లో అధిక ప్రాధాన్యత ఎక్కడ ఉందో పాలక వర్గంలో చర్చ జరిపి ఆ పనులను మొదట చేపట్టాలని అన్నారు. డ్రైయినేజ్ ప్లాన్ పై దృష్టి పెట్టుకోవాలని అన్నారు. ప్రాథమిక అవసరాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అన్నారు.పూణే నగరం వెళ్ళి అక్కడ జరుగుతున్న మంచి ప్రాక్టీసెస్ ఇక్కడ అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అర్బన్ కు ప్రత్యేకంగా ఇద్దరు తహసిల్దార్, ముగ్గురు సర్వేయర్లు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, నెల రోజులలో ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తుందని అన్నారు. దూరదృష్టితో మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. భూగర్భ జలాలు పెంచుకునేందుకు నిర్మించే ప్రతి భవనంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత ఖమ్మం జిల్లాగా రూపుదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా గౌరవం అందించాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూఖమ్మం నగరంలో తీగల వంతెన నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతం చేయడంలో భాగంగా స్మశాన వాటిక అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్సీల నిధులలో భాగంగా 4 కోట్లు కేటాయించాలని మంత్రి ప్రతిపాదనను అందరం ఆమోదించామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఖమ్మం పట్టణ రూపు



రేఖలు మారిపోయాయని అన్నారు. వీధి దీపాలకు అంచనా మించి ఖర్చు కావడం జరిగిందని, దీనికి గల కారణాలు రివ్యూ చేసుకోవాలని అన్నారు. నగరంలో విపరీతమైన దోమలు ఉన్నాయని, దోమల నియంత్రణకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని అన్నారు. ప్రతి డివిజన్ లో జరిగే అభివృద్ధి పనుల సమాచారం సంబంధిత ప్రజా ప్రతినిధులకు తప్పనిసరిగా అందించాలని అన్నారు.

**విలీన పంచాయతీలపైనే దృష్టి..**

పునుకొల్లు నీరజ, మేయర్, ఖమ్మం నగర పాలక సంస్థ సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూలి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విలీన పంచాయతీల అభివృద్ధిపైనే దృష్టిసారించాలని సూచించారని, మంత్రి ఆదేశాలతో. విలీన పంచాయతీలకే వార్డు బడ్జెట్ అధికంగా కేటాయించామని, ఆ నిధులను ఖర్చు చేస్తామని అన్నారు. రోడ్లపై రోడ్లు నిర్మించమని, డ్రైనేజీలపై డ్రైనేజీలు కట్టమని, రోడ్లు లేని చోట రోడ్లు వేస్తామని, డ్రైనేజీలు లేని చోట డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు వచ్చే నెల మొదటి వారంలో మరోసారి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఆ సమావేశంలో అందరి కార్పొరేటర్ల నుండి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి కార్పోరేషన్ ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ముందుగా 43వ వార్డులో పన్నుల రీ- అసెస్మెంట్ చేయడం ద్వారా 60 లక్షల వరకు ఆదాయం పెరిగిందని, రాబోయే ఆర్థిక సంవత్సరంలో 60 వార్డులలో రీ- అసెస్మెంట్ సర్వే నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. నగరంలో వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండేలా, రిజిస్ట్రేషన్ చేసుకునేలా సర్వే చేపడతామని అన్నారు. నగరంలో వాణిజ్య సంస్థలు కేవలం 7 వేలు మాత్రమే రిజిస్టర్ అయ్యాయని, క్షేత్రస్థాయిలో ఈ సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో మరోసారి సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగరంలో 60 డివిజన్లను 5 జోన్ లుగా (నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్, సెంట్రల్) విభజించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాబోయే కౌన్సిల్ సమావేశంలో ప్రజాప్రతినిధుల ముందు ఈ ప్రణాళిక ఉంచుతామని అన్నారు. ప్రతి జోన్ లో రెవెన్యూ అధికారి, పారిశుధ్య ఇన్స్పెక్టర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఏఈ టౌన్ ప్లానింగ్ ఉండేలా చూస్తామని, చిన్న చిన్న సమస్యలు జోనల్ స్థాయిలో పరిష్కరించేలా చూస్తామని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 131 వాహనాలలో జిపిఎస్ ట్రాకర్, పారిశుధ్య ఇన్స్పెక్టర్లకు జిపిఎస్ వాకి టాకీలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా పారిశుధ్య నిర్వహణ మెరుగుపడిందని అన్నారు. భవిష్యత్తులో జవాన్లకు సైతం వాకి టాకీలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి డివిజన్ కు 2 అదనపు పారిశుధ్య కార్మికులను కేటాయించడం జరుగుతుందని అన్నారు. పారిశుధ్ధ్య కార్మికులకు టర్మ్ భీమా అందించామని, రాబోయే సంవత్సరం హెల్త్ బీమా అందిరించేందుకు కృషి చేస్తామని అన్నారు. 19 నూతన ట్రాక్టర్లు, 30 ఆటోలు, 2 గడ్డి కోత యంత్రాలు , 2 డీ సిల్టింగ్ యంత్రాలు, 2 వాక్యూం యంత్రాలు కొనుగోలుకు టెండర్లు పిలిచామని అన్నారు. వారం రోజులలో రోడ్డు స్వీపింగ్ యంత్రం డెలివరీ అవుతుందని అన్నారు.ప్రతి డివిజన్ పరిధిలో అవసరమైన నూతన రోడ్లు డ్రైయిన్లు, నీటి సరఫరా లైను, వీద్యుత్ లైన్ నిర్మాణం కోసం సమగ్ర సర్వే చేపడతామని అన్నారు. అక్రమాల నిర్మూలన కోసం డిసిఎం, డిఆర్ఎఫ్ లతో కలిసి ఒక ప్రత్యేక బృందం ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. నగర పాలక కార్పోరేటర్ కమర్తపు మురళీ మాట్లాడుతూ, నగరంలో గ్రౌండ్ ఫ్లోర్ కు అనుమతి తీసుకొని అక్రమంగా మూడు నాలుగు ఫ్లోర్లు నిర్మిస్తున్నారని వీటికి కూడా ఆస్తి పన్ను వసూలు చేయాలని సూచించారు. అద్దెల క్రింద మనకు వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉందని, దీనిని పెంచుకోవాలని అన్నారు. కమ్యూనిటీ హాల్స్ ను మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఖమ్మం నగరం మాస్టర్ ప్లాన్ కావాలని తెలిపారు. మాస్టర్ ప్లాన్ లేని కారణంగా 10 వేల ఇండ్ల వరకు అనుమతులు లేకుండా ఇంటి పన్ను వసూలు చేయలేక పోతున్నామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ కు తహసిల్దార్, సర్వేయర్ ఫుల్ టైం అందుబాటులో ఉండాలని అన్నారు. నీటి బిల్లు ప్రతి ఒక్కరు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోడీ మాటలు వక్రీకరించిన యూట్యూబ్ ఛానల్ పై చర్యలు తీసుకోవాలి.

**-ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో బిజెపి నాయకుల ఫిర్యాదు.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

భారత ప్రదాని నరేంద్ర మోడీ పార్లమెంటులో ప్రసంగించిన మాటలను ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి వక్రీకరించిన యూట్యూబ్ ఛానల్ వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకోవాలని అని వీరపట్నం పోలీస్ స్టేషన్ లో మంగళవారం సీఐ కి బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమానికి వీరపట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దొండ రమణరెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీశైలము, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రమేష్ చారీ, సత్యనారాయణ, విజయ్ కుమార్, శేఖర్, బాల శివుడు, గుంటి రవి, శ్రీనివాస్, మహేందర్, సురేష్, రాజు తదితరు పాల్గొన్నారు.

## సదాశివపురంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం



నేలకొండపల్లి అక్షర విజేత




ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం సదాశివపురం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వైరా వారి ఆధ్వర్యంలో సదాశివపురంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేగ దూడల ప్రదర్శన, గర్భకోశ వ్యాధుల పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ నిర్వహించారు.ఈ శిబిరంలో 27 పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించడంతో పాటు, 15 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. లేగ దూడల ప్రదర్శనలో మూడు దూడలకు బహుమతులు అందజేశారు. అలాగే, అన్ని దూడలకు నట్టల మందులు, బలం మందులు ఇచ్చారు. రైతులకు అవగాహన కార్యక్రమం రైతులను ఉద్దేశించి గోపాలమిత్ర సూపర్వైజర్ జయశంకరయ్య ప్రసంగించారు. గేదెలకు సూడి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో గోపాలమిత్రులు ఎడవెల్లి నరసింహారావు, నాగేశ్వరరావు, పాండురంగయ్య, ప్రసాద్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల

**-యాలాల మండల స్థాయి క్విజ్ పోటీల్లో సంగెం ఖుర్దు విద్యార్థుల ప్రతిభ**

**-విద్యాధికారి డి.రమేష్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం**






అక్షర విజేత, తాండూరు


తాండూరు నియోజకవర్గం యాలాల మండల శిక్షణ ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలు సోమవారం మండల విద్యాధికారి డి, రమేష్ పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థుల ల్లో ప్రతిభ నైపుణ్యాన్ని వెలుగు తీయడానికి ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సంగెం ఖుర్దు, ద్వితీయ స్థానం జుంటుపల్లి, ద్వితీయ స్థానం ముద్దాయిపేట్, పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వీరికి మండల విద్యాధికారి డి,రమేష్ చేతుల మీదుగా ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కరుణాకర్ రెడ్డి, శ్రీదేవి, ఉపాధ్యాయులు రమేష్, రాములు, శిక్షణ ఫౌండేషన్ కాశీనాథ్, సీనియర్ మోటార్ యాదప్ప నరసింహులు హనుమంతు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆశ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**-ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయిలీల,సిఐటియు మండల నాయకులు ఆశన్న**

అక్షర విజేత వీపనగండ్ల:

ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో నిన్న హైదరాబాదులో ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా చేస్తున్న సందర్భంగా అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా వీపనగండ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయిలీల,సిఐటియు మండల నాయకులు ఆశన్న,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సుజాత మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ బలగాలతో అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికల కంటే ముందు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని కనీస వేతనాలు ఇస్తామని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని అడుగుతే పోలీసులు పెట్టి అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని ఉద్యమం ఇంకా ఉధృతం చేస్తామని



ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 21,000 రూ”లు ఇవ్వాలని, ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాణి,పార్వతమ్మ,సునీత,వెంకటమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు శ్రీ భగీవి భద్రేశ్వర దేవస్థానం టెంకాయల వేలం.... సరికొత్త రికార్డు

**-గత సంవత్సరం కంటే రూ. 56వేల అధికం**

**- దక్కించుకున్న మహబూబ్ నగర్ జిల్లా వాసి**



అక్షర విజేత, తాండూరు

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర దేవస్థానం జాతర ఉత్సవాలలో నిర్వహించే టెంకాయల విక్రయాల వేలం సరికొత్త రికార్డు స్థాయిలో జరిగింది. ప్రతి సంవత్సరం జాతరలో విక్రయించే టెంకాయలకు వేలం నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా వచ్చేనెల ఏప్రిల్ 15వ తేదీ తేదీ నుండి శ్రీ భగీర భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో టెంకాయలు విక్రయించేందుకు వేలం నిర్వహించారు.

మంగళవారం దేవాలయ రెనవేషన్ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, ఈఓ శేఖర్ గౌడ్ ల సమక్షంలో టెంకాయల వేలం నిర్వహించారు. ఈ వేలంలో మహబూబ్ నగర్ జిల్లా అల్లేపూర్ గ్రామానికి చెందిన విష్ణుమూర్తి అనే వ్యాపారి రూ. 1 లక్ష 61 వేలు అత్యధికంగా వేలం పాడి దక్కించుకున్నారు. గత యేడాది ఈ టెంకాయల వేలం రూ. 1లక్ష 5వేలు జరగగా ఈ సారి గత యేడాదికంటే రూ.56 వేలు ఎక్కువగా జరిగిందని చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, ఈఓ శేఖర్ గౌడ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు, వీరశైవ సమాజం సభ్యులు పాల్గొన్నారు

# సికిల్ సెల్ అనీమియా వ్యాధి పై జిల్లా స్థాయి టి.ఓ.టి.లకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం






అక్షర విజేత ఖమ్మం:

జాతీయ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ వారి గైడెన్స్ ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రధాన ఆసుపత్రి, పి.హెచ్.సి, యూ.పి.హెచ్.సి.లలో విధులు నిర్వర్తిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్లు, లాబ్ టెక్నీషియన్లు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ టీచర్లకు ఒకరోజు 'సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం' ను సికిల్ సెల్ నోడల్ ఆఫీసర్, కీటకజనీత వ్యాధుల నియంత్రణాధికారి డా. వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి.కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని సికిల్ సెల్ వ్యాధి నివారణకు కీలకమైన సందేశాన్ని ఇచ్చారు. సికిల్ సెల్ అనీమియా అనేది వారసత్వంగా వచ్చే జన్యుపరమైన రక్త రుగ్మత, ఇది అసాధారణ ఎర్ర రక్త కణాలు మరియు రక్తహీనతకు దారితీసే జన్యుపరమైన మార్పుల (ఉత్పరివర్తనలు) వల్ల వస్తుంది. సికిల్ సెల్ అనీమియాలో ఎర్రరక్త కణాలు అసాధారణమైన 'సి–ఆకారపు లేదా సికిల్–ఆకారం లోకి జన్యు పరివర్తన (మార్పు) చెందుతాయి'.జిల్లాలో మనం సికిల్ సెల్ పేషంట్లను, సంబంధిత ప్రాధమిక ఆరోగ్య కేంద్రపు మెడికల్ ఆఫీసర్లు ఎ.ఎన్.ఏం.లు , ల్యాబ్ టెక్నీషియన్ల ద్వారా ఇప్పటివరకు 87,448 మంది గిరిజనులకు స్క్రీనింగ్ నిర్వహించగా వ్యాధి తీవ్రత వున్నవారు 5 గురు, క్యారియర్లు 274 మందిని గుర్తించి, సికిల్ సెల్ పోర్టల్ లో వివరాలు నమోదుచేసి, చికిత్సలు అందిస్తున్నామని, వారికి వికలాంగత ధ్రువీకరణ పత్రం ( యూనిక్ డిజాబిలిటీ ఐడెంటీ కార్డ్ ) ఇస్తున్నామని, దానిద్వారా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులైన విద్యార్థినీ విద్యార్థులకు చదువులలో, ఉద్యోగాలలో కాస్తా అవకాశాలు కల్పించినవారము అవుతామని, వారికి మంచి కౌన్సిలింగ్ ఇచ్చి, ధైర్యం చెప్పి, మంచి చికత్స అందిస్తే మన సేవలకు గొప్ప తృప్తి ఉంటుందని డాక్టర్లను కోరారు. స్టేట్ నుండి శిక్షణ ఇవ్వడానికి డాక్టర్ల టీమ్ వచ్చారని, వారు చెప్పే విషయాలు మనకు మన సర్వీస్ లో చాలా ఉపయోగంగా ఉంటుందని జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.బి. కళావతి బాయి తెలిపారు. అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డా. సైదులు, ప్రోగ్రాం అధికారులు డా.చందు నాయక్, డా.రామరావు సికిల్ సెల్ గురించి తెలిపారు. స్టేట్ సికిల్ సెల్ ట్రైనర్లు డా.మధువరన్, డా.గణేష్ నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిమ్స్ హాస్పటల్, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు, లాబోరేటరి పరీక్షలు, చికత్సల గురించి క్షుణ్ణంగా వివరించారు. మాస్ మీడియా అధికారి ఎస్.సుబ్రహ్మణ్యం, డిప్యూటి మీడియా అధికారి సాంబశివరెడ్డి, జిల్లా ప్రధాన ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్లు, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి లో ఉద్రిక్తత.రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీకి స్వల్ప గాయాలు.






నేలకొండపల్లి అక్షర విజేత

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఈ రోజు ఢిల్లీలో సంసద్ ఘెరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా పోలీసులతో స్వల్ప ఉద్రిక్తత నేలకొంది.. నేలకొండపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని కి స్వల్ప గాయాలయ్యాయి.. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె క్రాంతి కుమార్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు

# ఆరుగారంటీలు అమలు చేయాలని సిపిఎం డిమాండ్






**-నేలకొండపల్లిలో భారీ ప్రదర్శన**

**-ఎం ఆర్ ఓ వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు**

నేలకొండపల్లి అక్షర విజేత

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వాగ్దానం చేసిన ఆరుగారంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని సిపిఎం పార్టీ పాలేరు నియోజకవర్గ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం కార్యాలయం నుండి నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం వరకు కార్యకర్తలు ప్రదర్శనగా వెళ్లి, అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కె.వి. రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో బండి రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ హామీ ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. అలాగే, మహిళలకు నెలకు ?2,500 ఆర్థిక సహాయంవ్యవసాయ కూలీలకు సంవత్సరానికి ?12,000 ఆర్థిక సహాయం వ్యవసాయానికి సంబంధించిన ఖర్చులకు ?15,000 ఆర్థిక సహాయంవెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తప్ప ఇతర హామీలు నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. రైతుల ?2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా నిధుల విడుదల పూర్తిగా చేపట్టలేదని ఆరోపించారు.ధరణి భూసమస్యల పరిష్కారం కోసం తీసుకొచ్చిన "భూమాత" పోర్టల్ కూడా సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు నేలకొండపల్లి మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం, అంతర్గత రోడ్లు, మురుగుకాలువల నిర్మాణం, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ భవనాల నిర్మాణం హామీ ఇచ్చినా ఇప్పటివరకు అవి అమలు కాలేదని విమర్శించారు. ఇళ్లకు ఐదు లక్షల రూపాయల సహాయం కూడా ఇప్పటివరకు అందలేదని, నేలకొండపల్లి, గువ్వల గూడెం, ఆచర్లగూడెం, మంగ్రాజ్ పల్లి గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి క్వింటాల్‌కు ?25,000 మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, ఎస్.కే. బషీర్, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, పగిడి కత్తుల నాగేశ్వరరావు, దండా సూర్యనారాయణ, బలుసు ప్రమీల, మారుతి కొండలరావు, రాసాల కనకయ్య, యరదేశి నరసింహారావు, ఎడ్ల తిరుపతిరావు, ఏటుకూరు రామారావు, భూక్య కృష్ణ, మందడపు మురళీకృష్ణ, రాసాల నవీన్, మందడి కోదండ రామారావు, పి. మల్లేశ్వరరావు, మీగడ లింగరాజు, పడిశాల పుణ్యవతి, శ్యామలేటి పద్మ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయాలి.

**-బీబీనగర్ ఎయిమ్స్ లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి.**

**-కేంద్రమంత్రి జేపీ నడ్డాని కోరిన మాజీ ఎంపీ డాక్టర్ బూర నరసయ్య గౌడ్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య శాఖ మాత్యులు జేపీ నడ్డాని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధి, ఎయిమ్స్ లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు కాకపోవడం వల్ల తెలంగాణ ప్రజలకు ఎదురవుతున్న నష్టాన్ని వివరించి, దీని పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి జేపీ నడ్డాని బూర నరసయ్య గౌడ్ కోరారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ









అక్షర విజేత జనగామ ప్రతినిధి:

నర్మెట్ట మండలంలోని హనుమంతపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షతన జరిగింది. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అలరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయని కృషి, పట్టుదల,క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని అన్నారు.విద్యార్థులు చక్కని వేషధారణగావించి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందర్నీ ఆకట్టుకున్నారు. డిఈవోగా దీక్షిత, హెచ్ యం గా విధాత్రిక, ఉపాధ్యాయులుగా యశస్విని,అవంతిక, భవాని, ఈశ్వర్, ఆర్యన్ లు వ్యవహరించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మిస్ట్రెస్ సామల కమల,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వి. ఆశలతో ఉపాధ్యాయులు పి. విద్యావతి, గుర్రాల కరుణాకర్ అంగన్వాడి టీచర్స్ మమత, సంధ్య ,ఇట్టబోయిన రాజు,వి.దుర్గాప్రసాద్ ఆయాలు అనిత ,స్వప్న, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

### -ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో నియోజక వర్గ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు



**అక్షర విజేత. అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ హైదరాబాద్ హాస్పిటల్స్ లో ప్రజలకు వైద్యానికి అయ్యే ఖర్చులను చూసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతుగా ఎన్నడూ ఏ ఎమ్మెల్యే చేయని విధంగా గెలిచిన అతి తక్కువ కాలంలోనే ముగ్గురు మంత్రుల అండదండలతో నియోజకవర్గానికి సిసి రోడ్లు చెక్ డాములు అలాగే మంచినీటి కొరకు అంగనవాడి బిల్డింగులకు కాంపౌండ్ వాల్స్ అలాగే అశ్వారావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అండదండలతో మండలం మరింత అభివృద్ధి జరుగుతుందని ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ ఇందిరమ్మ రాజ్యంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు,



## విద్యుత్ స్తంభాలు వేయిస్తున్న మాజీ సర్పంచ్ మోహన్ రావు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండల పరిధిలోని మామునూరు గ్రామపంచాయతీ లో కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి వి మార్కకు మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి వారి దృష్టికి తెలపగా వెంటనే ఆప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు . మంగళవారం స్థానిక మాజీ సర్పంచి మారాబత్తుల మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలసి విద్యుత్ స్తంభాలు వేయించి కరెంటు పునరుద్ధరణ చేయించేందుకు చర్యలు చేపట్టారు. మారుమూల వీధులలో విద్యుత్తు లేక అంధకారంలో మగ్గుతున్న మా వీధులు వెలుగులతో విరాజిల్లుతుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు అదే విధంగా మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నేటి పాలకుల చేతిలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

### -జనసేన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మిరియాల రామకృష్ణ.



**అక్షర విజేత ఖమ్మం :**

పాలకులు మారుతున్న, విద్యార్థుల భవిష్యత్తు మాత్రం మారట్లేదు. ఎందుకు విద్యా వ్యవస్థ పై ఇంతటి చిన్న చూపు. నేటి భావి,భారత పౌరుల భవిష్యత్త నిర్ణయించేది విద్యా వ్యవస్థ. అలాంటి వ్యవస్థను పేపర్ లీకేజీలతో నాశనం చేస్తూ వారి భవిష్యత్తు పై ఆటలాడుతూ, వారి ఉజ్వల భవిష్యత్తును పాలకుల చేతులలో అస్తవ్యస్తం చేస్తున్నారు .నేడు తెలంగాణలో జరుగుతున్న ఎస్ ఎస్ ఎస్సి బోర్డు పరీక్ష విధానంలో పేపర్ లీకేజ్ తో స్పష్టంగా కనబడుతుంది. బహుశా పదో తరగతి విద్యార్థులకు ఓటు హక్కు లేకపోవడం ఇందుకు కారణమా, వారు ప్రశ్నించలేరని ధైర్యమా, గత పాలకులలో ఇలాంటి సంఘటన వల్లే వారికి ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చారో ఒకసారి గమనించగలరు. రేపు అదే తీర్పు మీ ప్రభుత్వానికి కూడా రావచ్చు ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఇలాంటి సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి, ఇందుకు కారకులైన వారిపై కేసు నమోదు చేసి, కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం.

## సిఐటియు ఐకెపి వివో లకు ఎలాంటి సంబంధాలు లేవు

### -ధర్నా వారిదే మేము ప్రభుత్వానికి సంబంధించిన వారిమీ.

### -ఐకెపి అధ్యక్షురాలు శెట్టి మంజుల



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

సిఐటియు నాయకుల ధర్నాకు ఐకెపి లో పనిచేస్తున్న వివోఏలకు ఎలాంటి సంబంధాలు లేవు అని ఐకెపి వివో ఎలా అధ్యక్షురాలు, రాష్ట్ర సహాయ కార్యదర్శి శెట్టి మంజుల అన్నారు.అనంతరం మాట్లాడుతూ మంగళవారం ఉదయం పోలీసు వారు సిఐటియుల ధర్నా ఉన్నందున వివోఏలను అరెస్టు చేశారు కానీ, మాకు సిఐటియు వారి తోటి ఎలాంటి సంబంధం లేదనీ, ప్రభుత్వానికి మాకు సంబంధం ఉంటుందని అన్నారు మా వేతనాల కొరకు మేమందరం లెటర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తు న్నామని, 26,000 వేతనం ఇవ్వాలని ఇంతకుముందే మేము ప్రభుత్వానికి లెటర్ ద్వారా అందజేశాము కానీ సిఐటియు వారికి మాకు ఎలాంటి సంబంధం లేదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి స్వామి, కోశాధికారి ఆర్ శారద, ఉపాధ్యక్షురాలు కే స్రవంతి, సహాయ కార్యదర్శి వి వసంత,కార్యదర్శులు ఈ రవీందర్, కె రమాదేవి, శ్రీలత, దామసాని పద్మ, సాద రాజ ప్రమీల,ఎండి యాకుబి తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఎంపీ వద్దిరాజు కృషి,తెరుచుకున్న ఖమ్మం మధ్య గేటు





**అక్షర విజేత ఖమ్మం :**

దీర్ఘకాలంగా మూత పడ్డ ఖమ్మం రైల్వే మధ్య గేటు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో ఎట్టకేలకు తెరుచుకుంది. మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో రాకపోకలను పునరుద్ధరించడంతో గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం రైల్వే స్టేషన్ లో మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా మధ్య గేటును అధికారులు మూసివేశారు. దాదాపు 4 నెలల పాటు ఈ గేటు మూతపడటంతో.. గాంధీ చౌక్, కమాన్ బజార్ మధ్య వ్యాపార లావాదేవీలు మందగించాయి. ఈ రెండు ప్రాంతాల మధ్య సరుకు రవాణా కు సైతం స్థబ్దత ఏర్పడింది. గేటు మూసివేతతో తాము పడుతున్న ఇబ్బందులను ఇరు ప్రాంతాల వ్యాపారులు ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడమే కాకుండా.. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మించాల్సిన ఆవశ్యకతపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వినతి పత్రం కూడా అందజేశారు. వద్దిరాజు వినతికి స్పందించిన రైల్వే మంత్రి మధ్య గేటు ప్రాంతంలో అండర్ పాస్ మంజూరు కు సాధ్యాసాధ్యలను పరిశీలించాలని ఉన్నతాధికారులకు అక్కడినుంచి ఆదేశాలు ఇచ్చారు. అప్పటి వరకు మూసి ఉన్న గేటు తెరిపించు, రాకపోకలు పునరుద్దరించాలని ఎంపీ రవిచంద్ర చేసిన విజ్ఞప్తి కి స్పందించి అధికారులు పనులు వేగవంతం చేశారు. ఎట్టకేలకు మధ్య గేటును సోమవారం రాత్రి ప్రయోగాత్మకంగా తెరిచి, మంగళవారం నుంచి పూర్తిగా రాకపోకలు పునరుద్దరించారు. తమ సమస్య పట్ల స్పందించి రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ఎంపీ రవిచంద్ర కు గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణిలో న్యాయం చేయాలని కలెక్టర్ ఎదుట ఓ దళితుడి ఆవేదన

### -పేరుకే ప్రజావాణి మాత్రమేనని, ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండటం లేదని, అసహనం వ్యక్త పరిచిన భూమి కోల్పోయిన బాధితులు.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**





ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామానికి చెందిన కవ్వంపెల్లి స్వప్న, వైఫ్ ఆఫ్ అనిల్ కుమార్ లకు అత్తగారు బండారుపల్లి గ్రామానికి చెందిన మాసపాక బిక్షపతి కూతురికి పసుపు కుంకుమల కింద, 348 సర్వే నంబర్ గల భూమిలో ఎకరం 10 గుంటలలో గిఫ్ట్ కింద 26 గుంటలు ఇవ్వనైనది. ఇట్టి భూమిలో గత ప్రభుత్వం ఐటీడీఏ, జి సి సి పెట్రోల్ బంకునకు తీసుకొనగా, అట్టి భూమి గురించి రెండు, మూడు సంవత్సరాల నుండి ప్రజావాణిలో మొర పెట్టుకున్నప్పటికీ గత కలెక్టర్ గారు ప్లాటు, ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ న్యాయం జరగట్లేదని, ఇట్టి విషయాన్ని స్థానిక మంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లగా, వీరికి న్యాయం చేయండి అని కలెక్టర్ గారికి రాసినప్పటికీ జాప్యం చేస్తున్నారని, ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి కానీ, అధికారులు వస్తున్నారు పోతున్నారు గానీ మాకు న్యాయం జరగట్లేదు అని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ భూ సమస్యల గురించి సమావేశం జరిగినప్పుడు కమిషన్ చైర్మన్ గారి ఎదుట విన్నవించుకోగా, వీరికి సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ గారికి ఆదేశాలు జారీ చేసినప్పటి కూడా న్యాయం జరగడం లేదని వాపోయారు. ఆ బంకునకు చెందిన స్థలం, గతంలో మాకు సంబంధించిన భూమేనని, ఆ బంకు పక్కన ఉన్న 2 గుంటల ఖాళీ స్థలం మాకు ఇప్పించాలని వేడుకున్నప్పటికీ, ఆ స్థలం ఖాళీగా ఉండడంతో బొచ్చు సమ్మయ్య నర్సాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి గత ములుగు సబ్ రిజిస్టర్ తస్లీమా ఉన్నప్పుడు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించుకుని ఆ డాక్యుమెంట్ లో తేదీ తప్పు పడగా, దీనిపై మానవ హక్కుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య.. బొచ్చు సమయ్య పై ములుగు ఆర్డీఓ, కలెక్టర్లకు ఫిర్యాదు చేయగా అతను రౌడీ షీటర్లను పెట్టిచ్చి మొగుళ్ళ భద్రయ్య పై దాడి చేయించగా, బొచ్చు సమ్మయ్య పై కేసు నమోదు అయి, జైలుకు పోయిన సందర్భాలు కూడా జరిగాయని . కావున భూ కబ్జాకు గురి చేస్తున్నా బొచ్చు సమ్మయ్య పై చట్టపరమైన చర్య తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఎదుట తెలియజేశారు. సత్వరమే మాకు న్యాయం చేయాలని భూమి కోల్పోయిన బాధితులు కవ్వంపెల్లి స్వప్న, అనిల్ కుమార్ లు జిల్లా కలెక్టర్ ను కోరారు.

## చిన్న హనుమాన్ జయంతికి శానిటైజేషన్ పనుల ఏర్పాట్లపై పరిశీలన





**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 11 నుండి 13 వరకు 3 రోజులపాటు జరగబోయే చిన్న జయంతి సందర్భంగా శానిటేషన్ పనులపై మంగళవారం జిల్లా పంచాయతీరాజ్ అధికారి మదన్మోహన్ ఆలయ ఈవో శ్రీకాంత్ రావు మరియు సంబంధిత అధికారులతో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.అనంతరం ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా దీక్షా స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు కాబట్టి ఎప్పటికప్పుడు శానిటైజమ్ చేస్తూ ఇబ్బందులు కలవకుండా చూడాలని అధికారులకు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి,ఎంపీవో ప్రవీణ్,ఆలయ పర్యవేక్షకులు, సానిటేషన్ విభాగం,అధికారులు గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్,సిబ్బంది రాజు పాల్గొన్నారు.

## న్యాయవాది ఎర్రబాపు హత్య హేయమైన చర్య



కంఠేశ్వర్ రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాది ఈస్రాయేల్ ఎర్రబాపు దారుణ హత్య చేయడాన్ని తీవ్రంగా గా ఖండిస్తున్నట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. ఈ హత్యతోనైన న్యాయవాదులు రక్షణ చట్టం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఎర్ర బాపు హత్య న్యాయవాద వృత్తి , న్యాయవ్యస్థల పట్ల చేసిన క్రూరమై నేర చర్యగా జగన్ పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించే న్యాయవాదులు ఇలాంటి దాడులకు గురి కావడం ఆందోళన కలిగిస్తున్నదని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.హత్య సంఘటనపై త్వరితగతిన నేర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎర్రబాపు కుటుంబానికి న్యాయవాద సమాజం అండగా ఉంటుందని ఆయన తెలిపారు.హత్యకు పాల్పడిన హంతకులను చట్టం ముందు దోషులుగా నిలబెట్టి చట్ట ప్రకారం శిక్షించే వరకు విశ్రమించబోమని జగన్ పేర్కొన్నారు.న్యాయవాది ఎర్రబాపు హత్య హేయమైన చర్య

%మీుతీఎష్ట్ర 24, 2025 5:11 జూఎ


ఎష్టవ ఎబతీఎవతీ శీట శ్రీఖఎవతీ జుతీత్రీుఖెజూ అం ఖ ష్ట్రవఅఅశీబం ఖష్%.నవతెలంగాణ %-% కంఠేశ్వర్

రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాది ఈస్రాయేల్ ఎర్రబాపు దారుణ హత్య చేయడాన్ని తీవ్రంగా గా ఖండిస్తున్నట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. ఈ హత్యతోనైన న్యాయవాదులు రక్షణ చట్టం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఎర్ర బాపు హత్య న్యాయవాద వృత్తి , న్యాయవ్యస్థల పట్ల చేసిన క్రూరమై నేర చర్యగా జగన్ పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించే న్యాయవాదులు ఇలాంటి దాడులకు గురి కావడం ఆందోళన కలిగిస్తున్నదని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.హత్య సంఘటనపై త్వరితగతిన నేర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎర్రబాపు కుటుంబానికి న్యాయవాద సమాజం అండగా ఉంటుందని ఆయన తెలిపారు.హత్యకు పాల్పడిన హంతకులను చట్టం ముందు దోషులుగా నిలబెట్టి చట్ట ప్రకారం శిక్షించే వరకు విశ్రమించబోమని జగన్ పేర్కొన్నారు.

# రాముడు నడయాడిన భద్రాద్రి కి కొత్త శోభ







**-దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధికి అడుగులు**

**-టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం,భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్**

**-మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం,భూసేకరణకు 34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**

**-సీఎం రేవంత్ కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు**

అక్షర విజేత ఖమ్మం:

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమి కి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

### అడిగిందే తడవుగా

ఆదివారం రోజున ఆలయ ఈఓ మరియు పండితులు ముఖ్య మంత్రి ని కలిసి భద్రాచల సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### నవ భద్రాద్రి...

భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

### నమూనాలు సిద్ధం...

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూసేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనితో రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది.

# నవాబుపేటలో జాతీయ సేవా పథకం శిభిరం ప్రారంభం






**-విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలి:ఎస్ఐ బి రాజేష్.**

అక్షర విజేత: చిగురుమామిడి:

విద్యార్థులు విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యతను,సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని,జీవితంలో విజయవంతం కావడానికి సరైన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఐ బి రాజేష్ అన్నార.చిగురుమామిడి మండలం నవాబుపేటలో కరీంనగర్ పట్టణంలోని వాగేశ్వరి మహిళా డిగ్రీ,పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో నవాబుపేట ప్రణధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సేవా పథకం శీతాకాల శిభిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సిహెచ్ రమణాచారి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ బి రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు వాలంటీర్లుగా సామాజిక సేవా కార్యమాలలో పాల్గొంటు ఆదర్శంగా నిలువలన్నారు.క్రమశిక్షణ కలిగి సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఈ జాతీయ సేవా పథకం శిభిరాన్ని సంతోషంగా ముగించుకువాలన్నారు,వాలంటీర్లు ప్రజలతో మమేకమై తల్లిదండ్రులకు,విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని,నేటి రోజుల్లో సైబర్ క్రైం నేరాలు అధికం అవుతున్నందున వాటిలో మోసపోకుండా తల్లిదండ్రులకు తోటి వారికి సైబర్ మోసాలపట్ల అవగాహన కల్పించాలన్నారు.జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించడానికి ఆత్మస్థైర్యం కలిగి ఉండాలన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో ఎవరైనా మాదకద్రవ్యాలను ప్రోత్సాహస్తే పోలీసు వారికి సమాచారం అందించి వాలంటీర్లుగా సమాజ శ్రేయస్సుకు మీ వంతు కృషి చేయాలన్నారు.సమాజంలో చెడు అలవాట్ల భ్రమలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.ఈ జాతీయ సేవా పథకం శీతకాల శిబిరంలో భాగంగా మొదటి రోజు వాలంటీర్లు పల్లె పకృతి వనంలో మొక్కలకు నీళ్లు పోసి చెత్తను తొలగించారు,పాఠశాల ఆవరణలో ఉన్న పరిసరాల శుభ్రం చేశారు.ప్లాస్టిక్,చిత్తు పేపర్ చెత్తను తొలగించి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎన్ స్వప్న,కళాశాల అధ్యాపకులు ఎస్ సంగీత,జి మౌనిక,శ్రావణ్,పంచాయతీ కార్యదర్శి బి సంపత్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని వేణు గోపాల్,ముదిరాజ్ సంఘం సభ్యుడు గుళ్ళ కనుకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బోయిని ఆది మల్లయ్య,ప్రణధి ఫౌండేషన్ సభ్యులు బోయిని వంశీకృష్ణ,ప్రశాంత్,గుళ్ళ సాయి కృష్ణ,హరీష్,తిరుపతి,రాణా ప్రతాప్ సింగ్,నవీన్,వాలంటీర్లు,గ్రామ యువత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాపరాతి తరలిస్తున్న లారీల సీజ్

**-భారీ ఎత్తున వాహనాల జరిమానా**

**-వివరాలు వెల్లేనించిన మైన్స్ ఎడి, సత్యనారాయణ**



అక్షర విజేత, తాండూరు

తాండూరు ప్రాంతం సరిహద్దు కర్ణాటక రాష్ట్రం మిర్యాణ్ గాన్నుల నుంచి నాపరాతి పత్రాలు లేకుండా అక్రమంగా నాపరాళ్లను తరలిస్తున్న 11 లారీలను స్విజ్ చేసినట్లు తాండూరు మైన్స్ ఎడి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం తాండూరు మండలం జినుగుర్తి గ్రామ శివారిలో సాయంత్రం 7గంటలకు నుంచి అక్రమంగా తరలిస్తున్న నాపరాధి లారీలపై తన్నిఖీలు నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం మిర్యాణ్, తెలంగాణ రాష్ట్రంలోని ఓగిపూర్, మల్కాపూర్, నాపరాతి గనుల నుంచి తరలిస్తున్న 11 లారీలను సీజ్ చేసినట్లు అట్టి లారీలపై పెద్ద ఎత్తున గిరిమానా విధిస్తామన్నారు ఇప్పటికైనా అనుమతులు లేకుండా నాపరాయులు తరలిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు చేపడతామన్నారు ఇప్పటికైనా నాపరాతి యజమానులు రాయల్టీ పత్రాలను పొందిన తర్వాతే లారీల్లో నాపరాళ్ళు ను తలరించాలన్నారు. అదేవిధంగా నా పరతి గనుల్లో లీజులు లేకుండా అక్రమ తవ్వకాలు ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొందరు అక్రమ మార్గాలు లారీలను వదిలి పెట్టాలన్నారు. బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు ఈ ప్రాంతాలలో రాత్రి వేళలో అకస్మాత్తుగా తనిఖీలు పోలీసులతో కలిసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఎడి, సత్యనారాయణ విలేకరుల సమావేశంలో తెలిపారు

# ఉపాధి హామీ పనుల పరిశీలన

**-పలుగు, పార పట్టి పని చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



అక్షర విజేత:రఘునాథపల్లి:

ఆయన ఓ జిల్లా పాలనాధికారి. ప్రజలతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వచనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధి హామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనులను పరిశీలించారు. అక్కడ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా కూలీలతో కలిసి ఈ కూలీ పని చేశారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు.ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు.

ఈ మేరకు అధికారులు స్పందిస్తూ.. 143 మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. రోజుకు రెండు మీటర్ ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు.అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు.అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎదులాపురం అంగన్వాడి కేంద్రం సందర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీః-**

ఎదులాపురం నందు గల అంగన్వాడి కేంద్రం ను సందర్శించి అక్కడున్న సమస్యలు అంగన్వాడి టీచర్ మేళ్ళచెరువు.దుర్గమ్మ ను అడిగి తెలుసుకొని స్కూల్ పిల్లలకు ఫ్యాన్ లేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.అలాగే స్కూల్ కిటికీలకు టవర్ బోల్ట్ లు సరిగా పడకపోవడం వలన కిటికీలో నుండి విషసర్పాలు వస్తున్నాయి అని టీచర్ చెప్పగా వెంటనే స్పందించి తన సొంత నిధులతో కొత్త ఫ్యాన్ మరియు టవర్ బోల్టు కార్పెంటర్ ద్వారా రిపేర్ చేయించడం జరిగింది.అలాగే స్కూల్ ఆవరణ లోని పిచ్చి మొక్కలను మరియు గడ్డి నీ తొలగించాలని కోరగా వెంటనే స్పందించి సంబంధిత ఎదులాపురం మున్సిపల్ అధికారి కి చెప్పగా వారు వెంటనే స్కూల్ ఆవరణ లోని పిచ్చిమొక్కలు మరియు గడ్డిని పారిశుధ్య కార్మికుల ద్వారా వెంటనే శుభ్రపరచడం జరిగింది.ఈ సందర్భంగా అడిగిన వెంటనే సమస్యలను తీర్చినందుకు అంగన్వాడి టీచర్ మరియు ఆయా లు సురేష్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి, మెళ్ళచెరువు.బ్రహ్మం, రవీంద్రా,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు కు నాంది





### -బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు.

**అక్షర విజేత ఖమ్మం :**


భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ఆదేశానుసారం ఒకటో పట్టణ అధ్యక్షులు గడిల నరేష్ ఆధ్వర్యంలో ఒకే దేశం – ఒకే ఎన్నిక భారతదేశంలో ఏకకాలిక సంస్కరణ ఎన్నికల కార్యశాల కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు పాల్గొని ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ – వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు అని ఎన్నికల సంస్కరణలలో అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలియజేశారు . ఎన్నికల వ్యయాన్ని తగ్గించి అభివృద్ధికి బాటలు వేయొచ్చు అని అన్నారు . అదేవిధంగా బిజెపి నాయకులు ఒకే దేశం ఒకె ఎన్నిక పై బీజేపీ నాయకులు అవగాహన చేసుకుని డివిజన్ల వారీగా పోలింగ్ బూతుల వారీగా ప్రజలకి తెలియచేయాలని కోరారు . అంతేకాక బీజేపీ నాయకులు ప్రతీ ఒక్కరు ఒక సైనికునిలా పని చేయాలని అన్నారు . అధికారపార్టీ చేసిన బూటకపు వాగ్దానలను ఎండగట్టలన్నారు . ప్రతీ ఒక్కరు గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుబిక్షంగా ఉంటున్నారని రాబోగు రోజుల్లో ఖమ్మం ఖిల్లా పైన కూడా కాషాయం జెండా ఎగిరే దిశగా ప్రతీ ఎన్నికకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ మంద సరస్వతి , కో కన్వీనర్ తుమ్మ శివ , అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య , జిల్లా నాయకులు శేఖర్ , రాజేష్ గుప్తా , వీరభద్ర ప్రసాద్ , రుద్రగాని ప్రదీప్%ఎ%, వెంకటనారాయణ , సతీష్ , రిగాన్ ప్రతాప్ , సతీష్ గుప్తా , బెనర్జీ , టౌన్ నాయకులు రాము , జగదీష్ , ఖాదర్ , ఫణికుమారి , నాగమణి , వెంకటలక్ష్మి , జనార్దన్ , శ్రీనివాస్ , రామచంద్రం , శ్రీనివాస్ గుప్తా , మనోజ్ , స్వర్ణ , వాణి , శ్రావణి లు పాల్గొన్నారు .





## ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లా 59వ జ్ఞానపీర్ పురస్కారానికి ఎంపిక

### - ప్రముఖ కవి, చరిత్రకారుడు కంకణాల రాజేశ్వర్ వెల్లడి



భీంగల్ రూరల్ ప్రముఖ హిందీ రచయిత, కవి, వ్యాసకర్త, కథా రచయిత, నవలా రచయిత వినోద్ కుమార్ శుక్లా (88) 59వ జ్ఞానపీఠ పురస్కారానికి ఎంపికయ్యారని ప్రముఖ కవి, చరిత్ర కారుడు కంకణాల రాజేశ్వర్ సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ%ౌ% 2024 ఏడాదికి సంబంధించిన జ్ఞానపీర్ ఎంపిక కమిటీ శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిందని అన్నారు. చత్తీస్ గడ్ రాష్ట్రంలోని రాజ్ నంద్ గావ్ కు చెందిన వినోద్ కుమార్ శుక్లా అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మొదటి రచయిత శుక్లానే కావడం విశేషం అని అన్నారు. భారతీయ సాహిత్యానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా జ్ఞానపీర్ అవార్డును అందజేస్తారని వివరించారు. 1961లో ఏర్పాటైన ఈ పురస్కారాన్ని దేశంలోనే అత్యున్నత సాహిత్య గౌరవంగా పరిగణిస్తారని అన్నారు. శుక్లా ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయిత కావడం గమనార్హం. ఈ శుభ సందర్భంగా వినోద్ కుమార్ శుక్లాకు అభినందనలు.ఈ పురస్కారం కింద 11 లక్షల నగదు, సరస్వతి కాంస్య విగ్రహాన్ని అందజేస్తారని అన్నారు. హిందీ సాహిత్యం విలక్షణమైన రచన శైలికి శుక్లా చేసిన అద్భుతమైన కృషికి గాను ఈ అవార్డు వరించిందని, 1999లో తన”దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి” గ్రంథానికి సాహిత్య అకాడమీ అవార్డు వరించిందని అన్నారు. తెలుగులో కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డి, రావూరి భరద్వాజాలు జ్ఞానపీఠ అవార్డును దక్కించుకున్నారని అన్నారు. ఇక గత ఏడాది ఉర్దూ కవి, సినీ గేయ రచయిత గుల్జార్, సంస్కృత పండితుడు జగద్గురు రామభద్రాచార్య ఈ పురస్కారాన్ని కైవసం చేసుకున్న సంగతి పాఠకులకు తెలిసిందే అని కంకణాల రాజేశ్వర్ అన్నారు.

# చెంగోల్ గ్రామంలో వైభవంగా శ్రీదేవి భూదేవి సాహిత వేంకటేశ్వరస్వామి కళ్యాణం..





**అక్షర విజేత, తాండూరు**

తాండూరు మండలం చెంగోల్ గ్రామంలోని రంగ రంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం మంగళవారం కన్నుల పండుగగా సాగింది.

ఈ కార్యక్రమంలో ఎస్, ఉమాదేవి, ఇంద్రసేనారెడ్డి దంపతులుగా మధువరుల తరపున కూర్చుని కళ్యాణాన్ని నిర్వహించారు.

గ్రామానికి చెందిన ఆలయ అర్చకులు కిషోర్, విజయ్, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ముల్లోకాది దేవతలు చూస్తుండగా వేంకటేశ్వర స్వామి శ్రీదేవి, భూదేవి మెడలో మంగళ్యధారణ చేశారు. ఆ సమయంలో ఆలయ తిరువీధుల ప్రాంగణం “నమో వెంకటేశాయ, గోవిందా” అనే నామస్మరణతో మార్మోగింది. స్వామి అమ్మవార్ల కల్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావిస్తూ ఆనంద పరవశు లయ్యారు. సమస్త దేవతలు, మహర్షులు, ప్రకృతిలోని ప్రాణకోటి మొత్తం ఈ కల్యాణ వేడుకను తనివితీరా వీక్షించి పరవశించారని ఆలయ కమిటీ అధ్యక్షులు వడ్డే కృష్ణయ్య ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. అంతరం బావనోళ్ల నీలమ్మ అన్నయ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ, జెడ్పిటిసి గౌడి మంజుల, వెంకటేశం, మాజీ, ఎంపిటిసి రత్నమాల, రాము యాదవ్ సాయిపుత్ర హెూంనీడ్స్, యజమాని రాజా ఎల్లప్ప, అంజిరెడ్డి, తదితరులు అనంతరం పల్లకితేమా స్వామి వారి ప్రత్యేక కార్యక్రమం అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాద్ తీసుకున్నారు ఆహెూబిలం పీఠాధిపతి రామానుజాచార్య చెప్పారు. స్వామి అమ్మవార్ల కళ్యాణ తంతును గురించి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి భక్తులకు ప్రవచనామృతాన్ని అందించారు. లోక కళ్యాణార్థం, జగత్ రక్షణ కోసం జరిగిన ఈ కళ్యాణానికి ముందు గజవాహన సేవపై ఉత్సవ మూర్తులను ఆలయ తిరువీధుల్లో ఉరేగించారు. స్వామి వారి



తిరు కల్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను మై హెూమ్ ఇండస్ట్రీస్ చైర్మన్ జూపల్లి రామేశ్వరావు, కుమారి దంపతులు అందజేశారు.

**ఇవి కూడా చదవండి**

సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ.. పేర్కొన్న అంశాలివే..
ఈ నియోజకవర్గ ప్రచారంలో జోష్ పెంచిన సీనియర్ నేతలు..
బ్యాంకాక్ నుంచి పార్శిల్ వచ్చిందన్నారు.. సీన్ కట్ చేస్తే.!
చీప్ పాలిటిక్స్‌కి భయపడేవాళ్లం కాదు.. వేటాడతామంటూ కేసీఆర్ మాస్ వా
మరిన్ని తెలంగాణ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

## 10 సవంత్సరాల అమ్మాయి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

**అక్షర విజేత రామకృష్ణాపూర్**

రామకృష్ణాపూర్ పట్టణంలో నివసించే ఒక వ్యక్తి, 10 సంవత్సరాల బాలిక నోరుమూసి, ఆ అమ్మాయిని, అతని ఇంట్లోకి తీసుకెళ్లి అమ్మాయి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినాడని, ఆ అమ్మాయి యొక్క తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం అట్టి వ్యక్తి పై (పిఓసిఎస్ఓ) కేసు నమోదు చేసి రిమాండ్ కొరకు అతన్ని గౌరవ కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచడమైనదనీ ఎస్సై.రాజశేఖర్ తెలిపారు.నేటి యువత మొబైల్స్ కు బానిసలుగా మారిపోయి, మొబైల్స్ లలో గుర్తుతెలియని వెబ్ సైట్స్ లను వాటి ద్వారా వచ్చిన వెబ్ లింక్స్ లను ఓపెన్ చేసి తద్వారా వస్తున్నటువంటి అస్లీలమైన వీడియోలను చూస్తున్నారని దానివలన నేరాలకు పాల్పడి వారి భవిష్యత్తు నాశన%శీ% చేసుకుంటున్నారని, కావున, తల్లితండ్రులు తమ పిల్లలను వారు ఉపయోగిస్తున్న మొబైల్స్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఏది మంచి –చెడు అనేది వారికి వివరించాలని ఎస్సై అన్నారు.

ఎవరైనా మహిళల పట్ల అయిన, అమ్మాయిల పట్ల అయినా అసభ్యంగా లేదా అమర్యాదగా ప్రవర్తిస్తే అట్టి వ్యక్తుల మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై. రాజశేఖర్ తెలిపారు.